■ ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్..కేవలం కోటిన్నర!

న్యూఢిల్లీ, జనవరి 12: హాలీవుడ్ సైన్స్ ఫిక్షన్ మూవీ 'హర్'ను తలపిస్తూ అమెరికా టెక్ కంపెనీ ఏఐ రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకొచ్చింది. దీని ధర కేవలం రూ.1.5 కోట్లు(సుమారుగా 1,75,000 డాలర్లు). అచ్చు గుద్దినట్టు మనుషులను పోలి ఉండటమే కాదు, మనిషిని..రోబోను వేరు చేయ లేనంతగా ఇది మనుషుల్లో కలిసిపోతుందట. పురు షుల ఒంటరితనాన్ని దూరం చేయగల సహచరి ణిగా ఈ రోబో ఉండగలదని దీన్ని తయారుచేసిన 'రియల్ బోటిక్స్' కంపెనీ చెబుతున్నది. లాస్ వెగా స్‌లో జరుగుతున్న '2025-కన్యూమర్ ఎలక్ట్రానిక్స్' షోలో తాము అభివృద్ధి చేసిన 'ఆ రియా' రోబో గర్ల్‌ఫ్రెండ్‌ను రియల్‌బోటిక్స్ ఆవిష్కరించింది. దీని గురించి కంపెనీ సీఈవో ఆండ్రూ కిగ్వెల్ మాట్లాడుతూ, 'పురుషుల ఒంటరితనాన్ని దూరం చేయగలిగేది, మనుషుల నుంచి వేరు చేయలేని విధంగా ఉండేలా ఓ రోబోను తీసుకురావాలను కున్నాం' అని అన్నారు. ఇంతవరకు ఎవ్వరూ చేయని విధంగా భావోద్వేగాలను పంచు కునే ఒక రియలిస్టిక్ రోబోను తయారుచేశామని ఆయన అన్నారు. సహచరణిగా 'ఆ రియా' కొంత మందికి మనోహరమైనది, మరికొంత మందికి భయంకరమైనదని కిగ్వెల్ చమత్కరించారు.

■ సుత్తితో ముక్కులోకి 22 మేకులు

న్యూఢిల్లీ, జనవరి 12: ముక్కులోకి 22 మేకులను సుత్తితో దిగ్గొట్టుకుని తెలంగాణకు చెందిన ఓ వ్యక్తి ప్రపంచ రికార్డును తిరగరాశాడు. డ్రిల్ మ్యాన్‌గా పేరుపొందిన క్రాంతి కుమార్ పణికెర 2024లో ఇటలీలో జరిగిన లో షో డే రికార్డులో తన ప్రద ర్శనతో అందరినీ విభ్రాంతికి గురి చేశాడు. ఒక్క నిమిషంలో ఒక దాని వెంట మరొకటి చొప్పున మొత్తం 22 మేకులను సుత్తితో ముక్కులోకి కొట్టి పంపించి క్రాంతి ప్రపంచ రికార్డును సాధించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్(జీడబ్ల్యూఆర్) సోషల్ మీడియాలో షేర్ చేసింది. గతంలో కెనడాకు చెందిన బర్నబీ క్యూ ఆర్బాక్స్ అనే వ్యక్తి 2015లో బస్కర్స్‌లో జరిగిన బే ఫెస్టివల్‌లో 30 సెకం డ్లలో 15 మేకులను ముక్కులోకి పంపి ప్రపంచ రికార్డును సాధించాడు. క్రాంతి కుమార్ గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఆయన నాలు కతో 57 విద్యుత్తు ఫ్యాను బ్లేడ్లను ఆపి గిన్నిస్ రికార్డ్ సాధించారు. అంతేగాక కత్తి నోట ఉంచుకుని దాంతో 1944 కిలోల వాహనాన్ని లాగడం, ఒక నిమిషంలో 17 వస్తువు లను సలసల మరుగుతున్న వేడి నూనెలో నుంచి ఉత్తి చేతులతో బయటకు తీయడం వంటి విన్యాసాలతో ప్రపంచ రికార్డులను నెలకొల్పాడు.

■ పాకిస్థాన్‌కు జాక్‌పాట్!

ఇస్లామాబాద్, జవనరి 12: ప్రపంచంలోని అత్యంత పురాతన నాగరికతల్లో ఒకటైన సింధు లోయ నాగరికతలో అంతర్భాగమైన చారిత్రక సింధు నది ఇప్పుడు స్వర్ణ గంగగా మారింది. ఈ నది ఇప్పుడు పాకిస్థాన్‌కు బంగారు రాఫలిచ్చే కల్పవల్లిగా మారింది. ఈ నదిలో ఎవరూ ఊహించనంత బంగారు నిక్షే పాలు దాగి ఉన్నట్టు పాక్ మీడియా ఇటీవల వెల్లడించింది. వాటి విలువ పాకిస్థాన్ కరె న్సీలో రూ.60 వేల కోట్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.18,500 కోట్లు) ఉండ వచ్చని మీడియా కథనాలు వెలువడ్డాయి. పంజాబ్ ప్రావిన్సులో ప్రవహించే సింధు నదిలో బంగారంతోపాటు ఇతర విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నట్టు పత్రి కలు తెలిపాయి. పాకిస్థాన్‌కు ఉత్తరం వైపున ఉన్న హిమాలయాల నుంచి వేగంగా వస్తున్న నదీ ప్రవాహంలోకొట్టుకువస్తున్న బంగారు రేణువులు నది ఒడ్డుకు చేరు కుంటున్నాయని పత్రికలు తెలిపాయి. హిమాలయాల నుంచి సింధు నది రవాణా చేస్తున్న బంగారు నిల్వలు దాదాపు 32.6 మెట్రిక్ టన్నులు ఉంటాయని పాకిస్థా న్‌కు చెందిన పార్లమెంట్ టైమ్స్ దినపత్రిక వెల్లడించింది. ఈ బంగారు నిక్షేపాలు 32 కిలోమీటర్లు విస్తరించి ఉన్నాయని తెలిపింది.

మహా కుంభమేళాకు అంతా సిద్ధం

యూపీ ప్రయాగ్‌రాజ్‌లో

నేడు అంకురార్పణ

లక్నో: ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమంగా పేరొందిన మహా కుంభమేళాకు యూపీలోని ప్రయాగ్ రాజ్ సిద్ధమైంది. గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రదేశంలో జరుగుతున్న ఈ మహో త్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఈ ఆధ్యాత్మిక జాత రలో సుమారు 35 కోట్ల మంది భక్తులు పాల్గొంటారని అంచనా. భక్తులకు సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. ఎన్‌డీఆర్ ఎఫ్ వాటర్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేసింది. 30 వేల మంది పోలీసులు నిరంతరం భక్తులకు భద్రత కల్పిస్తారు.

గణతంత్ర వేడుకల ముఖ్య అతిథి

సుబియాంతో!

ఇండోనేషియా అధ్యక్షుడికి భారత్ ఆహ్వానం!

న్యూఢిల్లీ: భారత గణతంత్ర దినో త్సవ వేడుకలకు ఇండోనేషియా అధ్య క్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్టు తెలుస్తు న్నది. కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయనప్పటికీ ప్రభుత్వ వర్గాల ద్వారా ఈ విషయం విశ్వసనీయంగా తెలిసింది. సుబియాంతో భారత పర్యటనలో ప్రధాని నరేంద్రమోదీతో కీలక చర్చలు జరుపుతారని సమా చారం. ఫ్రెంచ్ ఆర్మీ మాజీ జనరల్‌గా పని చేసిన 73 ఏండ్ల సుబియాంతో 2024లో ఆ దేశ అధ్యక్షుడిగా బాధ్య తలు చేపట్టారు. జూన్‌లో సుబి యాంతో మోదీకి కాల్ చేశారు. ఇండోనేషియా అధ్యక్షుడిగా ఎన్నికైన ప్పుడు సుబియాంతోకు మోదీ శుభా కాంక్షలు తెలిపారు. ఇండియా-ఇం డోనేషియా సమగ్రాభివృద్ధికి వ్యూహా త్మక, భాగస్వామ్య ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరముందని ఇరువురు నేతలు చర్చించారు. ఈ నేపథ్యంలో సుబియాంతోను భారత ప్రభుత్వం గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించినట్టు తెలుస్తున్నది.

రిపబ్లిక్ డే రోజు ట్రాక్టర్ మార్చ్‌లు

నిర్వహించాలని రైతులకు ఎస్కేఎం పిలుపు

ప్రధాని తమతో చర్చలు జరపాలని డిమాండ్

న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవాల సంద ర్భంగా ఈ నెల 26న దేశవ్యాప్తంగా ట్రాక్టర్ మార్చ్‌లు నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ఆదివారం పిలుపునిచ్చింది. రైతుల పెండింగ్ డిమాండ్లపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చర్చలు జరపాలని డిమాండ్ చేసింది. ఎస్‌కేఎం (రాజకీయే తర) కన్వీనర్ జగ్‌జీత్ సింగ్ డల్లేవాల్ 48 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. వ్యవ సాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రకటించి, దానికి చట్టబద్ధత కల్పించాలని ఎస్కేఎం ప్రధానంగా డిమాండ్ చేస్తున్నది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధాన నియ మావళిని రద్దు చేయాలని కూడా డిమాండ్ చేస్తున్నది. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 26న దేశవ్యా ప్తంగా అన్ని జిల్లా/సబ్ డివిజన్ స్థాయిల్లో ట్రాక్టర్/వాహనాలు/మో టార్ బైక్ మార్చ్‌లను నిర్వహించాలని రైతులకు పిలుపునిచ్చింది. కిసాన్ మజ్దూర్ మోర్చాతో సోమవారం సమా వేశమవుతామని తెలిపింది.

ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

ఐదుగురు నక్సల్స్ మృతి

కొత్తగూడెం క్రైం, జనవరి 12: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఆదివారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా మద్దేడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో డీఆర్‌జీ, కోబ్రా, ఎస్టీఎఫ్ భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఉదయం మావోయిస్టులు తారస పడటంతో ఇరువైపులా కాల్పులు జరిగాయి. సుమారు 30 నిమిషాలపాటు భీకర పోరు జరిగింది. కాల్పులు ముగిసిన అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకొని గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. వారికి చెందిన కొన్ని ఆయుధాలను జవాన్లు స్వాధీనం చేసుకున్నారు.

నెహ్రూ కాకతాళీయంగా ప్రధాని అయ్యారు

- కేంద్రమంత్రి ఖట్టర్
- కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం

రోహ్‌తక్ : మన దేశ తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత మనో హర్ లాల్ ఖట్టర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. హర్యానాలోని రోహ్‌తక్‌లో ఆది వారం జరిగిన కార్యక్రమంలో ఖట్టర్ మాట్లాడుతూ.. నెహ్రూ కాక తాళీయంగా, తలవని తలంపుగా ప్రధాని అయ్యారన్నారు. ఆ పదవికి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, అంబే ద్కర్ అర్హులని చెప్పారు. రాజ్యాంగం మన పవిత్ర గ్రంథ మని, దానిని రూపొందించడం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మనం నిరంతరం గుర్తుంచుకోవా లని చెప్పారు. అంబేద్కర్ కూడా ఇబ్బందులను ఎదుర్కొన్నార న్నారు. ఆయన మరణానంతరం అంత్యక్రియలకు ఢిల్లీలో అప్పటి కాంగ్రెస్ సర్కారు స్థలం ఇవ్వలేదని తెలిపారు. బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అంబేద్కర్‌కు సంబంధించిన ఐదు ప్రదేశాలను గుర్తించి, అభివృద్ధి చేసిందన్నారు. ఖట్టర్ వ్యాఖ్యలపై హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత భూపిందర్ హుడా స్పందించారు. అనుకోని విధంగా ముఖ్యమంత్రి అయిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగ దన్నారు.

ఎన్నికల కోడ్‌తో సమానావకాశాలు

- అభివృద్ధికి అంతరాయంగా భావించకూడదు
- న్యాయమైన, స్వేచ్ఛాయుత ఎన్నికలకు కీలకం
- జమిలి ఎన్నికలపై ఎన్నికల కమిషన్ స్పందన

న్యూఢిల్లీ: ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ)ని అమలు చేయడం వల్ల ఎన్నికల బరిలో ఉన్న అన్ని పక్షాలకు సమాన అవకా శాలు లభిస్తాయని కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) చెప్పింది. దీని అమలును అంతరా యంగా చూడకూడదని తెలిపింది. 2023 మార్చిలో లా కమిషన్ పంపిన ప్రశ్నావళిపై ఈసీ స్పందిస్తూ, ఎన్నికలు ఎంత కాలానికి ఒకసారి జరుగుతాయి? ఎంత తరచుగా జరుగుతాయి? అనే అంశాలపై దీని అమలు ఆధారపడి ఉంటుందని చెప్పింది. ఈ అంశా లను హేతుబద్ధం చేస్తే, ఎంసీసీ అమలు కాలాన్ని కుదించవచ్చునని వివరించింది. ఎంసీసీని అందరూ స్వచ్ఛందంగా అమలు చేయాలని రాజకీయ పార్టీలతో చర్చల తర్వాత వెల్లడైనట్లు తెలిపింది. స్వేచ్ఛా యుత, నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు, నమ్మదగిన ఫలితాలు రావడానికి ఎంసీసీ మూలాధారమని స్పష్టం చేసింది. ఎన్నికల కోడ్ అత్యంత తక్కువ సమయం ఉండేలా చూడటం కోసం వ్యూహాలను అమలు చేస్తు న్నట్లు ఈసీ తెలిపింది. ఎంసీసీని విధించడం వల్ల విధానాల అమలులో ప్రతిష్టంభన ఏర్ప డుతున్నదా? అని ఎన్నికల కమిషన్‌ను లా కమిషన్ ప్రశ్నించింది. జమిలి ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాలపై ఈసీ తన వైఖరిని లా కమిషన్‌కు, కేంద్ర న్యాయ శాఖ లోని న్యాయ వ్యవహారాల విభాగానికి తెలి పింది. జమిలి ఎన్నికల బిల్లుల పరిశీలన కోసం ఏర్పాటైన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సభ్యులకు ఎన్నికల కమిషన్ వైఖరిని కేంద్ర ప్రభుత్వం తెలియ జేసింది.

ప్రశ్నించకుండా వ్యక్తి పూజ తప్పు

- యువతీ యువకులకు ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ హితవు
- భారతీయులు వ్యక్తి ఆరాధనకు బానిసలవుతున్నారని వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 12: భారతీయులు చాలా త్వరగా వ్యక్తి పూజకు, వ్యక్తి ఆరాధనకు బానిసలవుతారని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ప్రశ్నలు అడిగే తత్వాన్ని ప్రజలు అలవరుచుకోవాలని హితవు చెప్పారు. ఆదివారం గురుగ్రామ్‌లోని మాస్టర్స్ యూనియన్ స్నాతకోత్సవంలో ఆయన ప్రసంగిస్తూ.. మానవ వనరుల లభ్యత లేదనడం అపోహగా అభివర్ణించారు. నేను లేకుండా పనులు జరగవు అన్న ఆలోచనే తప్పని ఆయన అన్నారు. మన దేశంలో వ్యక్తి పూజ, వ్యక్తి ఆరాధన చాలా వేగంగా జరిగిపోతుంటాయని.. అతను ఎందుకు గొప్ప న్యాయవాది అయ్యాడు, ఎందుకు గొప్ప నాయకుడు అయ్యాడు, ఎందుకు గొప్ప డాక్టర్ అయ్యాడు లాంటి ప్రశ్నలు మనం ఎన్నడూ వేయబోమని ఆయన తెలిపారు. యువత తమను తాము విశ్వసించాలని ధన్‌కడ్ సూచించారు.

ఆగని దావాగ్ని

- లాస్ ఏంజెల్స్‌లో కొత్త ప్రాంతాలకు మంటలు వ్యాప్తి
- హాలీవుడ్ నటుల వల్ల మంటలార్పడంలో నీటి కొరత!

హెలికాప్టర్‌తో నీటిని జల్లుతూ మంటలు ఆర్పుతున్న సిబ్బంది

లాస్ ఏంజెల్స్, జనవరి 12: అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో మంటలు అదుపులోకి రావడం లేదు. వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తు న్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడి దవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవిస్తున్నది. ప్రాణనష్టం సైతం పెరుగుతున్నది. శనివారం రాత్రికి మృతుల సంఖ్య 16కు పెరిగినట్లు అధికారులు తెలి పారు. పాలిసేడ్స్, ఏటన్, కెన్నెత్, హర్ట్‌లో దాదాపు 62 చదరపు మైళ్ల మేర మంటలు వ్యాపించాయి. మంటలను ఆర్పేందుకు కాలిఫోర్నియాతో పాటు అమెరికాలోని తొమ్మిది నగరాలు, మెక్సికోకు చెందిన అగ్ని మాపక బృందాలు పని చేస్తున్నాయి. కాగా, లాస్ ఏంజెల్స్‌లో నివసించే హాలీవుడ్ నటులు వారికి కేటాయించిన నీటి కంటే ఎక్కువ వినియోగించుకున్నారని, దీంతో ఇప్పుడు మంటలు ఆర్పేందుకు నీటి కొరత ఏర్పడిందని మర్కులు వ్యక్తమవుతున్నాయి.

కమలా హారిస్ ఇంటికీ ముప్పు

కార్చిచ్చు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తుం డటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం పాలిసేడ్స్ అగ్ని బ్రెంట్‌వుడ్ వైపు మళ్లింది. ఈ ప్రాంతంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో పాటు పలువురు క్రీడాకా రులు, నటీనటుల ఇండ్లు ఉన్నాయి. దీంతో ఉపాధ్యక్షురాలి హోదాలో చేయాల్సిన తన చివరి విదేశీ పర్యటనను కమలా హారిస్ రద్దు చేసుకున్నారు. మరోవైపు అమెరికా లోని టెక్సాస్, ఓక్లహోమా, మరికొన్ని రాష్ట్రాలను మంచు తుఫాను అతలాకు తలం చేస్తున్నది.

అమెరికా వలసదారుల దేశం

- చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు
- జోబైడెన్ సలహాదారు నీరా టాండన్

వాషింగ్టన్, జనవరి 12: అమెరికా ఒక వలస దారుల దేశమని, ఇక్కడ చట్టబద్ధమైన వలస లకు విస్తృత మద్దతు ఉందని అమెరికా అధ్య క్షుడు జో బైడెన్ దేశీయ విధానాల సలహా దారు, భారత సంతతి అమెరికన్ నీరా టాండన్ పేర్కొన్నారు. భారతీయులు ఎక్కు వగా పొందే హెచ్1బీ వీసాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా ఒక వలసవాద దేశం. ఇక్కడ చట్టబద్ధమైన వలసలకు విస్తృత మద్దతు ఉందనే విషయాన్ని వలస విధా నంపై జరుగుతున్న చర్చలో విస్మరిస్తున్నారు' అని ఆమె పేర్కొన్నారు. 'భారతీయ అమెరిక న్లపై ప్రదర్శిస్తున్న ద్వేషంపై నేను స్పందించిన ప్పుడు నాపైనా ద్వేషపూరిత ట్వీట్లు చేశారు. నేను భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలని మాట్లాడు తున్నారు. భారతీయ అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని కొందరు మాటల దాడి చేస్తుంటే ట్రంప్ మౌనం పాటించడం సరికాదు. భారత అమెరికన్లు, ప్రత్యేకించి రిపబ్లికన్ పార్టీలో ఉన్నవారు ఈ ద్వేషానికి వ్యతిరేకంగా గళమె త్తాలి' అని ఆమె అన్నారు.

మొదటి రోజే 100 ఉత్తర్వులు

సిద్ధం చేస్తున్న ట్రంప్ కార్యవర్గం

న్యూయార్క్: అమెరికా పాలనా పగ్గాలు చేప ట్టిన మొదటి రోజే తన ముద్ర స్పష్టంగా కని పించాలని డొనాల్డ్ ట్రంప్ యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. అధ్యక్షుడిగా ప్రమాణం చేసే జనవరి 20న సుమారు 100 కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేసేలా ట్రంప్ కార్య వర్గం ప్రణాళికలు రచిస్తున్నది. క్యాపిటల్ హిల్‌లో జరిగిన ఓ ప్రైవేట్ పార్టీలో రిపబ్లికన్ సెనేటర్లకు ట్రంప్ ఈ విషయాన్ని వెల్లడించి నట్టు సమాచారం. యూఎస్-మెక్సికో సరిహ ద్దులో చొరబాట్ల కట్టడి, ఫెడరల్ షెడ్యూల్ ఎఫ్ ఉద్యోగుల నిబంధనలు, స్కూల్ జెండర్ పాలసీ, టీకాలు, ఎన్నికల హామీలు తదితర అంశాలకు సంబంధించిన అంశాలు ఈ ఎగ్జి క్యూటివ్ ఆర్డర్లో ఉన్నట్టు తెలుస్తున్నది.

ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి జై శంకర్

డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అమెరికా అధ్య క్షుడిగా ప్రమాణ స్వీకారం చేసే కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరపున కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ హాజరవుతారని కేంద్రం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. ట్రంప్-వాన్స్ ప్రమాణ స్వీకారోత్సవ కమిటీ ఆహ్వానం భారత్‌కు అందిందని... భారత ప్రభుత్వ ప్రతినిధిగా జైశంకర్ హాజరవుతారని కేంద్రం తెలిపింది. జై శంకర్ తన పర్యటనలో ట్రంప్ ప్రభుత్వానికి చెందిన ప్రతినిధులను, ఇతర ముఖ్యులను కలుసుకుంటారు.

భూ కేంద్రంలో మరో పొర

ఆధారాలు దొరికాయన్న ఆస్ట్రేలియా సైంటిస్టులు

న్యూఢిల్లీ, జనవరి 12: భూమి అనేక పొర లతో కూడిన అంతుబట్టని అద్భుత నిర్మాణం. అత్యంత సంక్లిష్టమైన ఈ నిర్మాణాన్ని సైంటి స్టులు ప్రధానంగా నాలుగు (క్రస్ట్, మాంటిల్, ఔటర్ కోర్, ఇన్నర్ కోర్) పొరలుగా విడగొ ట్టారు. నాలుగు కాదు..ఐదో పొర కూడా ఉందని గత కొంత కాలంగా ఆస్ట్రేలియన్ నేష నల్ యూనివర్సిటీ సైంటిస్టులు చెబుతు న్నారు. అయితే ఇందుకు సంబంధించి శాస్త్రీయ ఆధారాలు లభ్యమయ్యాయని వారి పరిశోధన పేర్కొన్నది. 'జర్నల్ ఆఫ్ జియోగ్ర ఫికల్ రీసెర్చ్' ప్రచురితమైన కథనం ప్రకారం, భూమి పొరల్లో కేంద్ర భాగమైన 'ఇన్నర్ కోర్'లో అదనంగా మరో పొర ఉందని శాస్త్ర వేత్తల పరిశోధన చెబుతున్నది. ఇన్నర్ కోర్ లోతుల్లో ఉన్న మరో పొర ఇనుము-నికెల్ లోహ మిశ్రమంతో కూడి ఉందని గుర్తిం చారు. భూకంపం సంభవించాక.. శక్తి తరం గాలు, భూకంప తరంగాలు భూమిలో ఎలా ప్రయాణిస్తున్నాయన్న దానిపై సైంటిస్టులు అధ్యయనం చేస్తున్నారు. ఈ తరంగాలు వేర్వేరు దిశల్లో వేర్వేరు వేగాలతో పయని స్తున్న సంగతిని గుర్తించారు. అంతర్గత కేంద్రం (కోర్)లో ఒకటికి బదులు రెండు పొరలు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతుం దని సైంటిస్టులు చెబుతున్నారు. మానవులు సహా జంతు జీవ జాలమంతా నివసిస్తున్న బయట పొరను 'క్రస్ట్'గా పిలుస్తారు. దీని కింద ఉన్నది 'మాంటిల్'. ఇక భూమి కేంద్ర భాగాన్ని 'కోర్'గా పేర్కొన్నారు. దీనిని ఇన్నర్, ఔటర్..అనే రెండు భాగాలుగా విడగొట్టారు. భూ అయస్కాంత శక్తి ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నది.



మూడు మీటర్ల సమీపానికి

స్పేడెక్స్ ఉపగ్రహాలు

డాటా విశ్లేషించాక

అనుసంధానం: ఇస్రో

బెంగళూరు: అంతరిక్షంలో రెండు ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ సామర్థ్యాన్ని అందుకునేందుకు ఇస్రో చేపట్టిన స్పేడెక్స్ ప్రయో గంలో మరో కీలక ఘట్టం పూర్త యింది. ట్రయల్‌లో భాగం గా స్పేడెక్స్ ఉపగ్రహాలైన ఎస్‌డీఎ క్స్01(చేజర్), ఎస్‌డీఎక్స్02(టా ర్గెట్) ఉపగ్రహాలను మొదట 15 మీటర్ల చేరువకు, ఆ తర్వాత 3 మీటర్ల అతి సమీపానికి విజయవం తంగా తీసుకువచ్చినట్టు భారత అంతరిక్ష పరిశోధక సంస్థ ఆది వారం ప్రకటించింది. ఆ తర్వాత మళ్లీ ఉపగ్రహాలను సురక్షిత దూరా నికి పంపించినట్టు తెలిపింది. ఈ డాటాను విశ్లేషించిన తర్వాత డాకింగ్(రెండు ఉపగ్రహాల అను సంధానం) ప్రక్రియ చేపట్టనున్నట్టు వెల్లడించింది. కాగా, డిసెంబర్ 30న ఇస్రో స్పేడెక్స్ ప్రయోగం ప్రారంభించిన సంగతి తెలిసిందే. పీఎస్‌ఎల్వీ సీ60 రాకెట్ ద్వారా 2 ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది.

ముంబైలో ఇండ్లు నిర్మిస్తే పోటీ చేయను

అమిత్ షాకు కేజ్రీవాల్ సవాల్

న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్ ఆదివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సవాల్ విసి రారు. ఢిల్లీ మురికివాడల్లో కూల్చివే తలకు సంబంధించిన కేసులన్నిటినీ ఉపసంహరించి, అక్కడి నుంచి నిరాశ్రయుడైన ప్రతి వ్యక్తికి పునరా వాసం కల్పించాలని డిమాండ్ చేశారు. అక్కడ ప్రతి వ్యక్తికి ఇంటిని నిర్మిస్తామని బీజేపీ నేతలు కోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తే, తాను శాసన సభ ఎన్నికల్లో పోటీ చేయబో నని చెప్పారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే, వెంటనే మురికివాడలను కూల్చేయాలనుకుంటున్నదని ఆరో పించారు. ఈ ఆరోపణలను కేంద్ర మంత్రి, బీజేపీ నేత హర్‌దీప్ సింగ్ పురి ఖండించారు.

ఎన్నికల కోసం ఆప్ నిధి సేకరణ

ఢిల్లీ ఎన్నికల కోసం ఆప్ నిధి సేకర ణను ప్రారంభించింది. కల్కాజీ నుంచి పోటీ చేస్తున్న సీఎం ఆతిశీ ఆదివారం పార్టీ ప్రధాన కార్యాల యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారం భించారు. తమ పార్టీ రాజకీయాలు నిజాయితీపై ఆధారపడ్డాయన్నారు.

యువజన శక్తితో అభివృద్ధి సాధ్యం

ప్రధాని మోదీ ధీమా

న్యూఢిల్లీ: యువ శక్తితో అభివృద్ధి చెందిన దేశం కావాలన్న కల సాధ్య మవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రానున్న 25 ఏండ్లలో దేశ భవిష్యత్తును తీర్చిది ద్దడంలో యువతదే కీలక భూమిక అవుతుందని ఆయన స్పష్టం చేశారు. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఢిల్లీలోని భారత్ మండ పంలో ఆదివారం వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2025 జరి గింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ వివేకానంద నమ్మినట్లుగానే తాను కూడా యువతను సంపూర్ణంగా నమ్ముతా నని చెప్పారు. ఢిల్లీలో జరిగిన జీ-20 సదస్సులో ప్రపంచ భవిష్యత్తు గురించి ప్రపంచ నాయకులు ఇక్కడ చర్చించారని, ఇప్పుడు ఇదే వేదిక నుంచి దేశ యువత రానున్న 25 ఏండ్లకు ప్రణాళికలు రూపొందిస్తు న్నారని మోదీ తెలిపారు.

డయాబెటిస్‌కు క్యారట్లతో చెక్!

డెన్మార్క్ పరిశోధకుల అధ్యయనం

న్యూఢిల్లీ: టైప్-2 మధుమేహంతో బాధపడేవారు క్యార ట్లను తినడం వల్ల మేలు జరుగుతుందని డెన్మార్క్ పరిశో ధకుల అధ్యయనంలో వెల్లడైంది. సదరన్ డెన్మార్క్ విశ్వ విద్యాలయం పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు తేలాయి. బ్లడ్ సుగర్ స్థాయిలను నియం త్రించడానికి, పేగుల్లో బ్యాక్టీరియాను ఆరోగ్యగంగా, సమతుల్యతతో ఉంచడానికి అవసర మయ్యే శారీరక శక్తిని క్యారట్లు వృద్ధి చేస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు. క్యారట్లు మధుమేహా నికి సహజ సిద్ధమైన, దుష్ఫలితాలు లేని చికిత్సగా ఉపయోగపడతాయని వివరించారు. క్యారట్ పొడిని తిన్న ఎలుకలు బ్లడ్ షుగర్ లెవల్స్‌ను ఎక్కువ సమర్థవంతంగా నియంత్రించ గలిగినట్లు తమ అధ్యయనంలో వెల్లడైందని వారు వివరించారు.

భారత హైకమిషనర్‌కు బంగ్లాదేశ్ సమన్లు

సరిహద్దుల్లో కంచె నిర్మాణంపై ఆరోపణలు

న్యూఢిల్లీ: ద్వైపాక్షిక ఒప్పందానికి విరుద్ధంగా ఇండో-బంగ్లా సరిహద్దు వెంబడి ఐదు ప్రాంతాల్లో కంచె నిర్మించేందుకు భారత్ ప్రయత్నిస్తు న్నట్టు బంగాదేశ్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఆదివారం భారత హైక మిషనర్ ప్రణయ్ వర్మకు ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం సమన్లు జారీ చేసింది. దీంతో మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆయన బంగ్లా దేశ్ విదేశాంగ శాఖ కార్యాలయానికి వెళ్లి ఆ శాఖ కార్యదర్శి జషీమ్ ఉద్దీ న్‌ను కలిశారు. దాదాపు 45 నిమిషా లపాటు ఈ భేటీ క